అభ్యంతరాలుంటే తెలపండి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఇసుక, ఇతర ఖనిజాల లభ్యతపై నిర్వహించిన సర్వే డ్రాఫ్ట్ నివేదికపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిఎస్ఎసి ద్వారా జిల్లాలో ఇసుక, ఇతర ఖనిజాల లభ్యతపై ఇటీవల సర్వే చేపట్టినట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించిన డ్రాఫ్ట్ సర్వే నివేదికను ఎపిశాక్ జిల్లాకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా డ్రాఫ్ట్ సర్వే నివేదికపై సాధారణ ప్రజల నుండి సలహాలు స్వీకరించడానికి అక్టోబర్ 31 నుంచి 21 రోజుల పాటు పబ్లిక్ డొమైన్ apwgo@nic.inలో ఉంచినట్లు తెలిపారు. ప్రజలు డ్రాఫ్ట్ సర్వే నివేదికను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే suggestionsondsr@gmail.com మెయిల్‌కు పంపాలని సూచించారు. అవసరమైన సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుని డ్రాఫ్ట్ నివేదికలో మార్పులు, చేర్పులు చేసి తుది సర్వే నివేదికను ఆమోదిస్తామని తెలిపారు.

నష్టాల ఊబిలో ఆక్వారైతు..!

తగ్గిన సాగు - పెరిగిన మేత ధరలు - ఆక్వా రైతుల ఆందోళన

రొయ్యలు పట్టుబడి చేసి నీరు తోడేస్తున్న వైనం

ప్రజాశక్తి - కాళ్ల

డాలర్ పంటగా పేరొందిన ఆక్వా సాగు జిల్లాలో కుదేలవుతోంది. పెరుగుతున్న మేత ధరలతో పాటు తరుముకొస్తున్న వ్యాధులు, ధరలు పతనమవ్వడం, విద్యుత్ భారం వంటి కారణాలతో ఆక్వా రైతులు నష్టాలబారిన పడుతున్నారు. విదేశాలకు ఆక్వా ఉత్పత్తుల ఎగుమతుల్లో రాష్ట్రంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంది.

ఆక్వా రంగం అభివృద్ధికి ప్రభుత్వం అంతంతమాత్రంగానే చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా నాలుగేళ్లుగా రొయ్యల మేత ధరలు పెరుగుతున్న తీరుపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. లక్ష్యానికి మించి ఉత్పత్తులు సాధిస్తూ రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు నడిపిస్తూ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నా నాయకులకు మాత్రం పట్టడం లేదు. ఆక్వారైతులు ఇబ్బందులను అధిగమించలేక అప్పుల బాట పడుతున్నారు. వ్యాధుల తీవ్రత, నీటి కొరత, మౌలిక వసతుల లేమి, నూతన పరిజ్ఞానం అందుబాటులో లేక ఆరేళ్లుగా నష్టాలబాటలో పయనిస్తున్నారు. అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు ఉత్సాహం అంతగా అందించడం లేదు.

ఉమ్మడి జిల్లాలో ఏటా 2 వేల కోట్ల ఆదాయం లభించేది. సుమారు 1,77,862 ఎకరాల్లో ఆక్వా సాగవుతోంది. 79,768 ఎకరాల్లో రైతులు రొయ్యల సాగు చేపట్టారు. ఉప్పుటేరు, కొల్లేరు తీరప్రాంతాల్లో ప్రధానంగా వనామీ రొయ్యల సాగు చేస్తున్నారు. వైరస్ ప్రభావం వల్ల రొయ్యల చెరువులు చాలా వరకూ ఖాళీ అయ్యాయి. ప్రతికూల పరిస్థితుల్లో రొయ్యల సాగు తగ్గుముఖ పట్టింది.

పెరుగుతున్న మేత ధరలు..

ఆక్వా సాగుకు ప్రోటీన్లు, మినరల్స్ ఉన్న మేతను మాత్రమే వినియోగిస్తారు. కిలో మేత ధర గతంతో పోలిస్తే రూ.5 వరకూ పెరిగింది. 25 కేజీల బస్తాకు దాదాపు రూ.125 పెరిగింది. అంటే టన్నుకు రూ.5 వేలు. దీనికి తోడు విద్యుత్తు ఛార్జీల భారం వెరసి ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్వా జోన్ పరిధిలో ఉంటే యూనిట్ దాదాపు రూ.1.50 పైసలు ఉండగా ఆక్వాజోన్ పరిధిలో లేకుంటే యూనిట్ ధర సుమారు రూ.3.50 పైసలు పడుతుందని వాపోతున్నారు.

వ్యాధులు ప్రభావం అధికం..

ఆక్వాను పలు రకాల వ్యాధులు పీడిస్తున్నాయి. చెరువుల్లో రొయ్య పిల్లలు వేసిన రోజుల వ్యవధుల్లోనే అవి వైరస్ బారిన పడుతున్నాయి. వ్యాధి ఏంటని తెలుసుకునేలోపు ఒకదాని తర్వాత ఒకటి వ్యాధి వ్యాప్తి చెందడంతో నష్టాల పాలవుతున్నారు. రొయ్యల్లో ముఖ్యంగా వైట్ స్పాట్ వ్యాధి ఎక్కువగా కనిపిస్తోంది.

ఖాళీగా ఉన్న ఆక్వా చెరువు

వనామీ రొయ్యకు వైరస్ సోకడంతో నష్టం..

కంతేటి శ్రీనివాసరాజు, ఆక్వా రైతు, ప్రాతళ్లమెరక

వైట్ స్పాట్ వైరస్ వల్ల చెరువులో పట్టుబడులు పడుతున్నారు. దీంతో రైతులు నష్టాలబారిన పడుతున్నారు. నాణ్యమైన రొయ్య పిల్లలు లభించకపోవడంతో రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. కొన్నిసార్లు మధ్యలోనే పంట తొలగించాల్సి వస్తుంది. వైట్‌గట్, వైట్ స్పాట్ తదితర వ్యాధులు చుట్టుముడుతున్నాయి.

నాణ్యమైన రొయ్య పిల్లలు లభించడం లేదు

మంతెన ఆంజనేయరాజు , ఆక్వా రైతు, ఏలూరుపాడు

వనామీ ప్రారంభంలో నాణ్యమైన రొయ్య పిల్లలు లభించేవి. 80 శాతం వరకూ రొయ్యలు పట్టే వరకూ ఉండడం వల్ల దిగుబడులు ఆశాజనకంగా ఉండి లాభాలు వచ్చేవి. ప్రస్తుతం నాణ్యమైన రొయ్య పిల్లలు లభించడం లేదు. 30 శాతం నుంచి రొయ్య పిల్లలు బతకడం కష్టమవుతోంది. వ్యాధులు చుట్టుముట్టడం, రసాయనాలు, మేత ధరలు పెరగడంతో సాగు వ్యయం భారీగా పెరిగి దిగుబడులు లేక నష్టాలు వస్తున్నాయి.

రొయ్య పిల్లల ఎంపిక ముఖ్యం..

ఆర్‌విఎస్‌వి.ప్రసాద్,
మత్స్యశాఖ జాయింట్ జిల్లా డైరెక్టర్

నాణ్యమైన రొయ్య పిల్లల ఎంపిక ఎంతో ముఖ్యం. చెరువు విస్తీర్ణాన్ని బట్టి రొయ్య పిల్లలను వదులుకోవాలి. ఎకరాలో దాదాపు 80 వేల రొయ్య పిల్లలను వదిలితే మంచి దిగుబడులు వస్తాయి. లక్షకుపైగా రొయ్య పిల్లలు వదులుతున్నారు. వీటివల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువ. పంట దిగుబడి తర్వాత కనీసం నెల విరామం అవసరం. చెరువులో ఉన్న నీరు పూర్తిగా మార్చాలి. చెరువును ఎండగట్టాలి. ఆ తర్వాత పంట సాగు చేయాలి. అదే నీటిలో మళ్లీ పంట సాగు చేయడం వల్ల వైట్‌స్పాట్ వ్యాధి ప్రబలుతుంది. రైతులు పూర్తిగా యాజమాన్య పద్ధతులు పాటించాలి.

బిజెపితో వైసిపి అంటకాగుతోంది

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - ఆచంట

సహజ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో వైసిపి అంటకాగుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం విమర్శించారు. మంగళవారం సాయంత్రం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం విస్తృతస్థాయి సమావేశం మండల కమిటీ సభ్యులు వద్దిపర్తి అంజిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బలరాం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక సాధికార యాత్ర చేపట్టే నైతిక హక్కు వైసిపి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న టిడిపి కూడా మోడీ మోసకారి విధానాలకు వంత పాడుతోందన్నారు. అదానీ ప్రయోజనం కోసమే రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని విమర్శించారు. రైతుల ఆత్మహత్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమన్నారు. ఒక పక్క పంటలు ఎండిపోతుంటే ఆదుకోకుండా మంత్రులు, ఎంఎల్ఎలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన మద్దతు ఇస్తుండడం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేయడమేనని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిజెపితో అంట కాగే వాళ్లను చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఒకపక్క ధరలు పెరుగుదల, నిరుద్యోగం, భూ సమస్యలతో ప్రజలు సతమతమవుతుంటే ప్రజా సమస్యలను గాలికొదిలి రాజకీయ ప్రచారం కోసం బస్సు యాత్రలు చేపట్టడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజా సమస్యలే ఎజెండాగా రాష్ట్ర జాతా నవంబర్ 7, 8, 9 తేదీల్లో జిల్లాలో పర్యటిస్తుందని, ఈ జాతాకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టేందుకు నవంబర్ 15న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బహిరంగ సభకు వేలాదిమంది తరలివచ్చి ప్రజారక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని బలరాం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, పెనుగొండ, పెనుమంట్ర మండల కార్యదర్శులు ఎస్.వెంకటేశ్వరరావు, సుబ్బరాజు, విజయ్ కుమార్, వద్దిపర్తి శ్రీనివాసరావు, రంగారావు, కుసుమే జయరాజు, పి.మోహన్ రావు, కేతా నాగాంజనేయులు, సరళ రాధాకృష్ణ, మట్టపర్తి ఆంజనేయులు, తలుపురి బుల్లబ్బాయి, మానుకొండ వీర్రాజు, ఉన్నమట్ల పద్మారావు, మోహన్ పాల్గొన్నారు.

కపర్ది ఆశయాలను అనుసరించాలి

శతజయంతి సభలో వక్తలు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీరంగనాథరాజు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

శ్రామికవర్గ సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూనే సమాజంలోని వివిధ వర్గాలలో మానవతా విలువలను పెంపొందించేందుకు అమరజీవి కపర్ది కృషి చేశారని, కపర్ది ఆశయాలను అనుసరించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. కార్మికోద్యమ నిర్మాత, మార్క్సిస్టు మేధావి, ఆదర్శ కమ్యూనిస్టు అమరజీవి ఎంవిఎస్ కపర్ది శతజయంతి సభ మంగళవారం స్థానిక సుబ్బారావుపేటలో కపర్ది ఇంటి సమీపంలోని బుద్ధాల కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక కళాపరిషత్తుల సమాఖ్య అధ్యక్షుడు బుద్ధాల వెంకట రామారావు మాట్లాడుతూ కపర్ది కార్మిక కమ్యూనిస్టు ఉద్యమాల్లో కీలక భూమిక పోషించారని తెలిపారు. ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ కమ్యూనిస్టులు మాత్రమే నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి రాజకీయాల్లో నీతి నిజాయతీలు పాటిస్తున్నారన్నారు. కమ్యూనిస్టుల వల్లే ప్రజల్లో ప్రశ్నించేతత్వం అలవడిందని తెలిపారు. రహస్య నాయకులను దాచి వారి ప్రాణాలను కాపాడిన కుటుంబాల్లో తమ కుటుంబం కూడా ఒకటని తెలిపారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర కార్మికోద్యమంలో శిఖర సమానులైన నేతల్లో కపర్ది ఒకరన్నారు. మార్క్సిస్టు మేధావి, 'దారిదీపం' మాసపత్రిక సంపాదకుడు డివివిఎస్.వర్మ మాట్లాడుతూ కార్మిక నేతలు చాలామంది ఉన్నా కపర్ది విలక్షణమైన నాయకుడని తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొలిసెట్టి శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు యీతకోట తాతాజీ, వైసిపి యువనేత కొట్టు విశాల్ మాట్లాడారు. కార్మిక శ్రేయస్సు కోసం కపర్ది చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. మాజీ ఎంఎల్ఎ ఈలి నాని, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గట్టిం మాణిక్యాలరావు, మానవత స్వచ్ఛంద సంస్థ విస్తరణ, అభివృద్ధి కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సాగిరాజు జానకిరామరాజు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మార్నీడి బాబ్జీ, టిడిపి పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు మాట్లాడారు.

కోరుకొల్లు రావడం ఆనందంగా ఉంది

ఆర్‌డిఒ శ్రీనివాసులు రాజు

మాట్లాడుతున్న భీమవరం ఆర్‌డిఒ శ్రీనివాసులు రాజు

ప్రజాశక్తి - పాలకోడేరు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కోరుకొల్లు రావడం తనకెంతో ఆనందంగా ఉందని భీమవరం ఆర్‌డిఒ కె.శ్రీనివాసులు రాజు అన్నారు. కోరుకొల్లులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తణుకు నియోజకవర్గ పరిశీలకులు మంతెన యోగేంద్ర కుమార్ (బాబు) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ సంగీత్ మాధుర్‌తో కలిసి ఆర్‌డిఒ శ్రీనివాసులు రాజు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కోరుకొల్లు, మైప గ్రామాల సర్పంచులు మంతెన భారతి, గొట్టుముక్కల జయంతి అధ్యక్షత వహించారు. అనంతరం ఆర్‌డిఒ శ్రీనివాసులు రాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని యోగేంద్ర కుమార్‌ను అభినందించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ సంగీత్ మాధుర్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఏదో ఉంది కాబట్టి వైద్యులకు చూపించుకోవడం కాదని, ఎటువంటి అనారోగ్యాలు రాకుండా క్యాంపుల్లో చూపించుకోవాలన్నారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బాబు మాట్లాడుతూ పాదయాత్రలో జగన్ ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని చక్కటి పరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మైప ఎంపిటిసి తంగేళ్ల మంజుల, ఉపసర్పంచి చేకూరి ఆంజనేయరాజు, నాయకులు గొట్టుముక్కల తిరుపతిరాజు, కలిదిండి శ్రీనివాస్ వర్మ, పాల రాధాకృష్ణ, మంతెన చిన్న చంటి, కొండేటి శివకుమార్, మాజీ ఎంపిటిసి సోమేశ్వరరావు, వైద్యులు జివి.సూర్యనారాయణ రాజు, శామ్యూల్, హరిత సాయి, సుకుమారి పాల్గొన్నారు.

8 ఎకరాల్లో జగనన్న లేఅవుట్ ఏర్పాటు

కోరుకొల్లులో ఎనిమిది ఎకరాల్లో జగనన్న లేఅవుట్‌లో ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన యోగేంద్ర కుమార్ (బాబు) తెలిపారు. గ్రామంలో జగనన్న లేఅవుట్‌లో జరుగుతున్న గృహ నిర్మాణాలను ఆర్‌డిఒ శ్రీనివాసులు రాజు, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ సంగీత్ మాధుర్ పరిశీలించారు. బాబు జగనన్న లేఅవుట్‌కు సంబంధించి పలు విషయాలను వారికి వివరించారు. అడిగిన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు ఇంటి రుణాలు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్‌డిఒ శ్రీనివాసులు రాజు మాట్లాడుతూ లేఅవుట్ ఏర్పాటు బాగుందన్నారు. ఆయన వెంట తహశీల్దార్ షేక్ హుస్సేన్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ రాజు, ఆర్ఐ నాగభూషణం నాయుడు, ఇఒపిఆర్‌డి కె.నాగేంద్రకుమార్, హౌసింగ్ ఎఇ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ఉన్నారు.

ఆర్‌డిఒ, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్‌కు సత్కారం

కోరుకొల్లు గ్రామానికి మొట్టమొదటిసారిగా వచ్చిన భీమవరం ఆర్‌డిఒ కె.శ్రీనివాసులు రాజు, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ సంగీత్ మాధుర్‌ను రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన యోగేంద్ర కుమార్‌బాబు, సర్పంచి మంతెన భారతి, గ్రామ వైసిపి నాయకులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. అలాగే నెల రోజుల నుంచి ఆరోగ్య సురక్ష క్యాంపులో నిరుపేదలకు వైద్య సేవలందిస్తున్న వైద్యులు చెన్న శామ్యూల్, సాయి చంద్ర, సత్యానంద్, హరిత సాయి, సుకుమారి, రాజుబాబును బాబు ఆధ్వర్యంలో ఆర్‌డిఒ శ్రీనివాసులు రాజు సత్కరించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని వేదిక పైనుంచి ప్రతిజ్ఞ చేశారు.

ప్రజా రక్షణ భేరి యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - కాళ్ల

సిపిఎం ప్రజా రక్షణ భేరి యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ కోరారు. సిపిఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక శివాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి తిరుమాని శ్రీను అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో గొర్ల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ప్రజా రక్షణ భేరి నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రంలో బిజెపి దేశ సంపదను అదాని, అంబానీలకి దోచిపెడుతోందని, ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజా ద్రోహానికి పాల్పడుతోందని పేర్కొన్నారు. ఈనెల 15న జరిగే ప్రజా రక్షణ భేరి యాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు గరికముక్కల ఆజమ్మ, మండ సూరిబాబు, యేసు రత్నం పాల్గొన్నారు.

శ్మశానవాటికలో మహిళలకు వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - తణుకురూరల్

గోస్తని కాలువ ఒడ్డున ఉన్న శ్మశానవాటికలో మహిళలకు మౌలిక వసతులతో భవనం నిర్మించాలని సిపిఎం వేల్పూరు గ్రామ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శ్మశానవాటికలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను సిపిఎం బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ గ్రామంలో చేనేత కార్మికులు, రజకులు అంత్యక్రియలు నిర్వహించే శ్మశానవాటికలో భర్త ఉండి చనిపోయిన స్త్రీలకు అంత్యక్రియలు జరిపిన అనంతరం హిందూ సాంప్రదాయం ప్రకారం నిర్వహించుకునే కార్యక్రమాలకు, మహిళలు స్నానాలు చేసి బట్టలు మార్చుకోవడానికి సరైన సదుపాయాలు లేక మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళలకు పక్కా భవనం నిర్మించాలని గతంలో అధికారులను, ప్రజాప్రతినిధులను సిపిఎం అనేకసార్లు కోరిందని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి భవన నిర్మాణ పనులు ప్రారంభించారని, అయితే మహిళలకు సౌకర్యంగా ఉండే విధంగా భవనానికి చుట్టూ గోడలు కట్టకుండా ఐరన్ మెస్ పెట్టి నిర్మాణం చేయడం వల్ల వారికి అసౌకర్యం కలుగుతోందని తెలిపారు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అధికారులు మాత్రం ప్రభుత్వం వేసిన వర్కు టెండర్లు ఉన్న విధంగానే పనులు జరుగుతాయని, అవి మార్చడానికి వీలు పడదని చెబుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెట్టిన ఐరన్ మెస్ తొలగించి మహిళలకు సౌకర్యంగా ఉండే విధంగా నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, కరేళ్ల రాంబాబు, కుడకా వీరభద్రరావు, వాస పోసియ్య. విశ్వనాథం మావుళ్లు, యండమూరి నాగేంద్ర, తాళ్ల సంతోష్ పాల్గొన్నారు

ఆదుకుంటారా.. వదిలేస్తారా..!

- వర్షాభావంతో దెబ్బతిన్న పంటలపై ప్రభుత్వం మౌనం
- నష్టపరిహారం అంచనాల లెక్కలపై వెలువడని ఆదేశాలు
- వేలాది ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు
- ఎకరాకు రూ.20 వేలకు పైగా పెట్టుబడులు
- ప్రభుత్వ తీరుపై రైతుల్లో తీవ్ర ఆగ్రహం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వర్షాభావంతో దెబ్బతిన్న ఖరీఫ్ పంటల రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందా.. లేక ఎప్పటిలాగా వదిలేస్తుందా..? అన్న ఆందోళన అన్నదాతల్లో నెలకొంది. దెబ్బతిన్న పంటలకు సంబంధించి ఇప్పటివరకూ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలూ రాకపోవడంపై వారిలో తీవ్రచర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత ఖరీఫ్‌లో వర్షాలు పడకపోవడంతో మెట్టప్రాంతాల్లో చెరువులకింద, వర్షాధారంగా వేసిన పంటలు పెద్దఎత్తున దెబ్బతిన్నాయి. ఏలూరు జిల్లా చింతలపూడి, చాట్రాయి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో, అలాగే పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు, ఆచంట, యలమంచిలి వంటి అనేక మండలాల్లో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. పంటలు దెబ్బతిన్న రైతులు లబోదిబోమంటున్నారు. ఏలూరు జిల్లాలో దాదాపు రెండు లక్షల ఎకరాల్లో రైతులు వరిపంట సాగుచేశారు. వర్షాలు సరిగా పడకపోవడంతో పెద్దఎత్తున నీటి ఎద్దడి ఏర్పడి వరిపంటతోపాటు, పత్తిపంట సైతం దెబ్బతింది. ఒక్క చింతలపూడి మండలంలోనే ఐదువేల ఎకరాలకుపైగా వరి పంట దెబ్బతిన్నట్లు రైతులు చెబుతున్నారు. మిగిలిన మండలాల్లోనూ అదే పరిస్థితినెలకొంది. జిల్లాలో దాదాపు 15వేల ఎకరాలకు పైగా వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.20వేలకుపైగా పెట్టుబడి పెట్టారు. దెబ్బతిన్న పొలాలు పశువుల మేతగా మారిపోయాయి. పంటలు దెబ్బతిని రైతులు కష్టాల్లో ఉన్నా ప్రభుత్వంలోగానీ, అధికారుల్లోగానీ చలనం లేకుండాపోయింది. దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులను ఏవిధంగా ఆదుకుంటారో ప్రభుత్వం కనీస ప్రకటన కూడా చేయలేదు. దెబ్బతిన్న పంటలకు సంబంధించి నష్టపరిహారం అంచనాలకు ఇప్పటి వరకూ ఎలాంటి ఆదేశాలూ వెలువడలేదు. దెబ్బతిన్న పంటలను పరిగణలోకి తీసుకుని రైతులను ఆదుకునే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా అన్న చర్చ రైతుల్లో నడుస్తోంది. ఏ ఏడాది దెబ్బతిన్న పంటలకు అదే ఏడాది నష్టపరిహారం ఇస్తామంటూ ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. కానీ ఇప్పటి వరకూ దెబ్బతిన్న పంటలకు సంబంధించి ఎన్యూమరేషన్ ఎందుకు పూర్తిచేయలేదో అర్థంకావడం లేదు. చింతలపూడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఇప్పటికే రైతు సంఘాలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనంలేదు. గతంలో ఎన్నడూలేని విధంగా ఖరీఫ్‌లో పెద్దఎత్తున పంటలు దెబ్బతిన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదంటూ రైతుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఆదుకోకపోతే రబీసాగుకు రైతులు ఏవిధంగా సన్నద్ధంకావాలంటూ అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. తమది రైతుప్రభుత్వమంటూ గొప్పలు చెబుతున్న పాలకులు వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నా ఎందుకు పట్టించుకోవడం లేదంటూ రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. స్థానిక ఎంఎల్ఎలు కూడా దెబ్బతిన్న పంటలకు సంబంధించి మౌనం వహించడం దేనికి సంకేతమో అర్థంకావడం లేదు. కనీసం పంటలను పరిశీలించేందుకు కూడా ప్రజాప్రతినిధులు వెళ్లకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, నష్టపరిహారం అంచనాలు వెంటనే పూర్తిచేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచిచూడాల్సి ఉంది.



చింతలపూడి మండలంలో దెబ్బతిన్న పంట పొలం

వల్లభాయ్ పటేల్ సేవలు అమోఘం

జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు

ప్రజాశక్తి - భీమవరం

దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు అమోఘమని జిల్లా పంచాయతీ అధికారి జివికె మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలను కలెక్టరేట్‌లో నిర్వహించారు. ముందుగా డిపిఒ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. విశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.ఆదిశేషు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్.ప్రసాద్, కమర్షియల్ టాక్సు డిప్యూటీ సహాయ కమిషనర్ ఎం.శేషుకుమారి, పురపాలక సంఘం ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

సిపిఎం నేత పెద్దిరాజు మృతి

ప్రజాశక్తి - అత్తిలి

సిపిఎం ఉరదాళపాలెం సీనియర్ నాయకులు దాసం పెద్దిరాజు (82) మంగళవారం ఆయన స్వగ్రామం వద్ద అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన 1970 నుంచి పార్టీ సభ్యునిగా కొనసాగుతున్నారు. పెద్దిరాజు పార్టీ తెలుగు డివిజన్ కమిటీ సభ్యులుగా పని చేశారు. రైతు సంఘం నాయకులుగా పలు ప్రజా సమస్యల కోసం పనిచేసిన మంచి నాయకుడని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. ఆయన మృతి కుటుంబానికి, పార్టీకి ప్రజా ఉద్యమానికి తీరని లోటన్నారు. పెద్దిరాజు మృతికి సిపిఎం జిల్లా కమిటీ తరపున బి.బలరాం సంతాపం తెలిపారు. సిపిఎం జిల్లా నాయకులు ఆకుల హరేరామ్, కూసంపూడి సుబ్బరాజు పాల్గొన్నారు.

2న రైతు సదస్సు

ప్రజాశక్తి - భీమవరం

కేంద్ర ప్రభుత్వం రైతు చట్టాలను, వెనుకకు తీసుకుంటామని చెప్పి దొడ్డి దారిన అమలు చేస్తుందని జిల్లా సమన్వయ సమితి నాయకులు లంక కృష్ణమూర్తి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా, రైతు సంయుక్త కిసాన్ మోర్చా, దేశ కార్మిక సంఘాలు, దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టిందని తెలిపారు. ఈ నెల రెండో తేదీన భీమవరం ఆనంద ఫంక్షన్ హాలులో మధ్యాహ్నం రెండు గంటలకు, రైతు సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర రైతు సంఘం సమన్వయ సమితి నాయకులు, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సదస్సులో భీమవరం, ముట్టుపక్క గ్రామాల రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

10న సామాజిక పెన్షనర్ల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ నెల పదో తేదీన విజయవాడలో జరిగే సామాజిక పెన్షనర్ల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ సామాజిక పింఛనర్ల సంక్షేమ సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మీపతి, కార్యదర్శి నామన వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. భీమవరంలో జరిగిన సామాజిక పెన్షనర్ల జిల్లా సదస్సు తీర్మానాలు, నూతన కమిటీ వివరాలను మంగళవారం వారు మీడియాకు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎం.లక్ష్మీపతి, నామన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమతో పాటు ఆంధ్రప్రదేశ్ సామాజిక పెన్షనర్ల సంక్షేమ సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షునిగా [illegible] గోవిందులతో పాటు మరో ఏడుగురు కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, ఒంటరి మహిళలకు ఇస్తున్న సామాజిక సంక్షేమ పింఛన్లను రూ.6 వేలకు పెంచాలని, దివ్యాంగులకు ఇచ్చే పింఛన్లు రూ.ఏడు వేలకు పెంచాలని, సామాజిక సంక్షేమ పింఛన్లకు అర్హత వయస్సు 50 ఏళ్లకు తగ్గించాలని సదస్సు తీర్మానించిందని తెలిపారు. సామాజిక పింఛనర్ల డిమాండ్లపై రాష్ట్ర సదస్సులో సమరభేరి ప్రకటిస్తామని సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు విచ్చేస్తారని తెలిపారు.

పాలకొల్లులో ఇందిరా గాంధీ వర్ధంతి సభ

ప్రజాశక్తి - పాలకొల్లు

మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా పాలకొల్లులో కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. కాంగ్రెస్ పాలకొల్లు పట్టణ అధ్యక్షుడు యడ్ల శివాజీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్‌లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోనం వెంకట్రావు, కోలుకులూరి అర్జునరావు, షేక్ మదినా బాషా, వై.నామగిరి, గోడి మోహన్, రూంకాని శ్రీనివాస్, బొలిశెట్టి భానుప్రకాష్‌నాయుడు పాల్గొన్నారు.

వైసిపి మండల కన్వీనర్‌గా ప్రభాకర్

ప్రజాశక్తి - పాలకొల్లు

వైసిపి పాలకొల్లు మండల వైసిపి కన్వీనర్‌గా విప్పర్తి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అంబటి శేషగిరి, అన్నవరపు వెంకటరమణ, పితాని మురళి, పీటర్సన్, చెన్ను విజయ్, పెచ్చెట్టి కృష్ణాజి, పాలపర్తి కృపనాథ్, తలుపురి భుజంగరావు పాల్గొన్నారు.

తెలగ కళ్యాణ మండపం ఏర్పాటు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

సామాజిక సేవను దృష్టిలో పెట్టుకుని తెలగ కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేశారని కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చినమిల్లి వెంకట్రాయుడు అన్నారు. మంగళవారం నరసాపురం తెలగ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెంకటరాయుడు మాట్లాడారు. నరసాపురంలో తెలగ కళ్యాణ మండపాన్ని ఆదర్శంగా తీసుకుని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ద్వారకాతిరుమల తదితర ప్రాంతాల్లో కాపు కళ్యాణ మండపాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కళ్యాణ మండపాలు ఒక కాపు సంఘీయులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల వారు వినియోగించుకుంటున్నారన్నారు. తెలగ కళ్యాణ మండపానికి రూ.1.50 కోట్లు విరాళం అందించి మరింత అభివృద్ధి చేస్తున్న కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుకు జిల్లా కాపు సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాయల్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 1977 సంవత్సరంలో ఉన్న మండువా ఇల్లును గన్నాబత్తుల పెద తాతయ్య, అందే సత్యనారాయణ తెలగ కళ్యాణ మండపంగా ఏర్పాటు చేశారన్నారు. రూ.5 లక్షల విరాళాన్ని పెదతాత అందించారన్నారు. అదేవిధంగా 2010లో మొదటి అంతస్తు నిర్మాణ పొలిశెట్టి వాసుదేవరావు, ఆధునీకరణకు ప్రభుత్వం నుంచి రూ.25 లక్షలను మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అందించారన్నారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు తెలగ కళ్యాణ మండపంలో ఎసిలు, లిఫ్ట్, అతిథి గృహం ఏర్పాటుకు రూ.1.50 కోట్లు విరాళంగా ఇవ్వడం గొప్ప విషయమన్నారు. జెడ్‌పిటిసి మాజీ సభ్యులు చాగంటి సత్యనారాయణ, పప్పుల రామారావు, కోటిపల్లి సురేష్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, తమ్మిశెట్టి బాబ్జి, దాసరి శ్రీను మాట్లాడుతూ తెలగ కళ్యాణ మండపం నిర్మాణానికి, అభివృద్ధికి గతంలో చేసిన దాతల సేవలను గుర్తు చేశారు.

జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

ప్రజాశక్తి - ఉండి

జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను పక్కాగా అమలు చేయాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపీ డిమాండ్ చేశారు. మండలంలోని మహాదేవపట్నం దళితపేటలో మండల ఆర్ఐ అధ్యక్షతన నిర్వహించిన సివిల్ రైట్స్ డే లో కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపీ మాట్లాడుతూ దళితులపై అంటరానితనం, అత్యాచారాలు నిరోధానికి ప్రతి మండలంలోని తహశీల్దార్, ఎస్ఐ, దేవదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు వారంలో ఒకరోజు ప్రతి గ్రామంలో పర్యటించాలన్నారు. దురాచారాలను పూర్తిగా నిర్మూలించే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలన్నారు. తహశీల్దార్, ఎస్ఐలు ప్రతినెలా వారు చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్‌కు తెలియజేయాలన్నారు. కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయానికి నివేదికను సమర్పించి కార్యక్రమాల విజయాలపై జిల్లా స్థాయిలో కలెక్టరేట్ విజిలెన్స్ కమిటీలు, రాష్ట్రస్థాయిలో కూడా సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. దళితపేటలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మేడపాటి ప్రశాంత్, మహాదేవపట్నం ఎస్‌సి పేట గ్రామ సభ్యులు, ఉండి సోషల్ వెల్ఫేర్ అధికారులు, విఆర్ఓ పాల్గొన్నారు.

పలుగ్రామాల్లో గ్రామసభలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేసుకోవచ్చని భట్లమాగుటూరు సర్పంచి సుగుణమ్మ అన్నారు. మండలంలోని భట్లమాగుటూరు, వెలగలవారిపాలెంలో ఉపాధి హామీ గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్లమాగుటూరులో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి సుగుణమ్మ మాట్లాడుతూ గ్రామంలో 303 జాబ్ కార్డులకు, 606 మంది కూలీలకు 8364 పని దినాలు కల్పించినట్లు తెలిపారు. వెలగలవారిపాలెంలో జరిగిన గ్రామసభలో సర్పంచి వెలగల సుగుణ మాట్లాడుతూ గ్రామంలో 298 జాబ్ కార్డులకు 560 మంది కూలీలకు 8855 పని దినాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ టిఎ ఎం.బాపూజీ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

సమైక్య భారత నిర్మాత, భారతదేశ ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 148వ జయంతిని పురస్కరించుకుని, రాష్ట్రీయ ఏక్తా దివస్-2023" రన్ ఫర్ యూనిటీలో భాగంగా భీమవరంలోని బివి.రాజు విగ్రహం దగ్గర నుంచి విష్ణు కాలేజీ వరకు రెండు కిలోమీటర్లు యూనిటీ రన్‌ను ఎస్‌పి రవిప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా భారతదేశంలోనీ అన్ని చోట్ల రన్ ఫర్ యూనిటీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్యానంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేసి ఏక భారత్‌గా మన భారతదేశం ఏర్పడటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ముఖ్య భూమిక పోషించారన్నారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి అడిషనల్ ఎస్‌పి సుబ్బరాజు, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డిఎస్‌పి శ్రీనాథ్, వన్‌టౌన్ సిఐ అడబాల శ్రీను, టూ టౌన్ సిఐ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు జాతీయ సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గం, ఉపాధ్యక్షులు ఎస్‌వి రంగరాజు, సభ్యులు సాగి సత్య ప్రతీక్ వర్మ, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. జగపతిరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య, సహాయ కోఆర్డినేటర్ కేఎన్వి సత్యనారాయణ సద్భావన ర్యాలీ అగ్రభాగాన నిలిచి ర్యాలీలో పాల్గొన్నారు .

ఆకివీడు : ఉక్కుమనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయస్థాయిలో నిర్వహించిన జాతీయ సమైక్యత దినోత్సవంలో భాగంగా పలు విద్యాసంస్థల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని విద్యావికాస్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కళాశాల డైరెక్టర్ అడవి రాజశేఖర్, ప్రిన్సిపల్ ఎస్.మాధవ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వరకృప నాగలక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని దుంపగడప వి.వి.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సుజాత వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు లెక్చరర్ తంగి వోగేశ్వరరావు, డాక్టర్ సిహెచ్.అనిల్డాయ్ పాల్గొన్నారు. అజ్జమూరు గ్రామంలోని శివారు గరువుపై ఉన్న ఎంపిపి పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ విక్రమ్ విద్యార్థులతో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేయించి అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు.

పాలకొల్లు రూరల్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లంకలకోడేరులో రాష్ట్రీయ ఏక్తా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ, రాష్ట్రీయ ఏక్తా దినోత్సవం వర్ధిల్లాలి అంటూ గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను, దేశ ఐక్యతకు వారు చేసిన త్యాగాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిబిజె.ప్రసాదరావు విద్యార్థులకు వివరించారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రాష్ట్రీయ ఏక్తా దినోత్సవం విజయవంతం చేశారు.

వీరవాసరం :అందరం కలిసి ఉండటమే జాతీయ సమైక్యతా దినోత్సవం ఉద్దేశమని డిపిఒ మల్లికార్జునరావు అన్నారు. సమైక్యత జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వీరవాసరం, నవుడూరులో నిర్వహించిన కార్యక్రమాల్లో డిపిఒ మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ దేశం విచ్ఛిన్న శక్తులను పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ సమైక్యత అవసరాన్ని గుర్తిస్తూ ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో కలిసి సమైక్యత పరుగు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చికిలే మంగతాయారు, ఉపసర్పంచి బోను రాధా రుక్మిణి, పంచాయతీ కార్యదర్శులు పి.దుర్గాప్రసాద్, బి.వసంతవాణి ప్రసాద్, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాలకొల్లు : పట్టణంలోని జివిఎస్‌విఆర్‌ఎం మున్సిపల్ పాఠశాలలో ఎంఇఒలు గుమ్మళ్ల వీరస్వామి, ఆర్‌ఎన్‌విఎస్‌జి.శర్మ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ శర్మ మాట్లాడుతూ జాతీయ సమైక్యత దినోత్సవం 2014 నుంచి ప్రతి ఏడాది జరుపుకుంటున్నామన్నారు. అనంతరం జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించి ఐక్యత ప్రతిజ్ఞ చేసి చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్, సిఆర్‌పి రామకృష్ణ, సిఆర్‌పి రాజరాజేశ్వరి పాల్గొన్నారు.

గణపవరం :బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి ఉక్కుమనిషిగా పేరుపొందిన స్వతంత్ర సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని గణపవరం సర్పంచి మోర అలంకారం అన్నారు. వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం పంచాయతీ వద్ద జాతీయ ఐక్యత దినం పాటించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గణపవరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అలంకారం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డిఎస్‌ఆర్.ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుమంట్ర :జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతిని ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ పద్మజ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషి చేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒ వి పూర్ణబాబ్జి, ఎంఇఒ-2 ఉంగరాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా వివిధ కళాశాలల విద్యార్థులకు, జిల్లా పోలీసు శాఖ శ్రీ విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు డిఎన్‌ఆర్ కళాశాలలో బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బిఎస్.శాంతకుమారి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌పి రవిప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు అవసరమైతే యుద్ధంలో సైతం సైనికులుగా పోరాడతారని, 1959 చైనా యుద్ధంలో పోరాడి నిరూపించారని, కొంతమంది వీరమరణం పొందారని, అదే స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా ఆనాటి నుంచి పోలీసు అమర వీరులకు నివాళులర్పిస్తూ, వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా కేంద్రమైన భీమవరంలో వివిధ కళాశాలల విద్యార్థులకు పోటీలు, ప్రజలకు అవగాహన కలిగించేలా జన చైతన్య కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు జివి.నరసింహరాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో రాత్రి పగలు తేడా లేకుండా పోలీసులే కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. భీమవరం డిఎస్‌పి బి.శ్రీనాథ్ మాట్లాడుతూ పోలీసు అమర వీరుల త్యాగాలను వివరించి, ఈ వారోత్సవాలకు పోలీసు శాఖకు సహకరించిన ప్రముఖ సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయిని అభినందించారు. భీమవరం రెండో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్ పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల నివేదిక సమర్పించారు. ఈ పోటీలకు పర్యవేక్షకులుగా చెరుకువాడ రంగసాయి, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎ.వీరయ్య వ్యవహరించారని, డిఎన్‌ఆర్ కళాశాల, ఆర్‌ఆర్ డిఎస్ ప్రభుత్వ కళాశాల, కెజిఆర్‌ఎల్ కళాశాల, ఆదిత్య డిగ్రీ కళాశాల, డాక్టర్ సిఎస్‌ఎన్ కళాశాలల నుంచి సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు ఎస్‌పి రవిప్రకాష్ చేతులు మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్య క్షులు జి.పాండురంగరాజు, సిహెచ్.బోస్‌రాజు, పాలకవర్గ సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతరసిబ్బంది పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ విజేతలకు బహుమతులు

భీమవరం రూరల్ :ఈ నెల 29, 30 తేదీల్లో ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం లక్కిరెడ్డి బాల్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జెఎన్‌టియుకె సెంట్రల్ జోన్ బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినుల టీం ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు తెలిపారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల పాలకవర్గం తరపున గవర్నింగ్ బాడీ మెంబర్ సాగి సత్య ప్రతీక్ వర్మ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.సత్యనారాయణరాజు మాట్లాడుతూ టీం కెప్టెన్‌గా వి.సాత్వికతో పాటు టీం సభ్యులుగా డి.సంధ్య, బిఎల్.సత్యశ్రీ, కె.సాయిప్రసన్న, బి.అరుణభాయ్, బి.చైతన్యలహరి, ఎం.పూజమన్మిత, ఎ.మేఘనాభాను, ఎస్‌కె.కాధరునిషా, కె.సుప్రియ, డి.నిహారిక, కె.ప్రవల్లిక ఉన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు మాట్లాడుతూ క్రీడల్లో విజేతలైన విద్యార్థులందరూ కూడా చదువులో కూడా ఎనిమిది శాతం పైనే అత్యుత్తమ మార్కులతో రాణిస్తున్నారని క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించుకుంటే చదువులో కూడా అగ్రస్థానంలో నిలుస్తారనటానికి విజేతలైన అమ్మాయిలే నిదర్శనంగా ఆయన తెలిపారు. దీంతో పాటు త్వరలో కేరళలో జరిగే సౌత్ జోన్ కాంపిటీషన్స్‌కు కూడా జెఎన్‌టియుకె టీం తరపున తమ కళాశాల విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ పి.సత్యనారాయణరాజు, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ హరి మోహన్, జి.సారిక, అవినాష్ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - పాలకొల్లు

విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యంతో కృషి చేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ కోరారు. పాలకొల్లు క్షత్రియ పరిషత్, రసధుని సంయుక్త ఆధ్వర్యంలో బులుసు అపర్ణచే అష్టావధానం కార్యక్రమం మంగళవారం క్షత్రియ కల్యాణ మండపంలో నిర్వహించిన సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను క్షత్రియ సభ్యుల సహకారంతో ఉన్నత శిఖరాలకు చేరుకున్నానని చెప్పారు. పాలకొల్లు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. పరిషత్ అధ్యక్షులు భూపతిరాజు విశ్వనాథరాజు అధ్యక్షత వహించారు. పరిషత్ కార్యదర్శి డాక్టర్ కెఎస్‌పిఎన్.వర్మ మాట్లాడుతూ అష్టావధానం అనేది తెలుగు భాషలో అత్యంత క్లిష్టమైన ప్రక్రియ అని, దానిని బులుసు అపర్ణ, సహస్రావధాని కడిమిళ్ల వరప్రసాద్ పాలకొల్లులో నిర్వహించి, దాన్ని ప్రజలకు పరిచయం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సంక్షేమ పరిషత్ గౌరవ అధ్యక్షులు పొత్తూరి రామాంజనేయరాజు, కోశాధికారి కెవి.కృష్ణవర్మ, కలిదిండి రామరాజు, కనుమూరి వెంకట రామకృష్ణంరాజు, వేగేశ్న రంగరాజు, దండు బంగార్రాజు, కె.వెంకటపతివర్మ, వివిఎస్‌ఎన్.రాజు, పొత్తూరి ప్రసాదరాజు, పెన్మెత్స నానిరాజు, బిహెచ్.విక్రమ్, పి.మోహప్రసాద్‌రాజు, పి.జగపతిరాజు, రసధుని కొట్టు భాస్కరరావు, డివిఎన్.రాజు, దంతులూరి వెంకట నరసింహరాజు, అడబాల వెంకటరమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వక్తలు

చంద్రబాబుకు బెయిల్ రావడంపై టిడిపి నేతల హర్షం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

టిడిపి అధినేత చంద్రబాబుకు ఎపి హైకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయడంపై టిడిపి నేతలు బివి.రాజు పార్కు ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సంబరాలు చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబుకు బెయిల్ రావడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న, కవురు పృధ్వీశంకర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యలమంచిలి :చంద్రబాబుకు బెయిల్ రావడంపై టిడిపి నేతలు మండల వ్యాప్తంగా సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని కొంతేరు గ్రామంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కడలి గోపాలరావు ఆధ్వర్యంలో పూల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి టిడిపి నాయకులతో సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యలమంచిలి మండల మహిళా అధ్యక్షురాలు కొండేటి లక్ష్మి, టిడిపి నాయకులు బత్తుల రాజు, మణిశ్వరి, కృష్ణ, పారుపల్లి దుర్గ, సత్యనారాయణ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : టిడిపి అధినేత చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంపై టిడిపి, జనసేన నేతలు సంబరాలు జరుపుకున్నారు. తాలుకాఫీస్ సెంటర్ అన్నా క్యాంటీన్ వద్ద చంద్రబాబు విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినందుకు రానున్న ఎన్నికల్లో సిఎం జగన్‌కు బుద్ధి చెప్పడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు.

ఉండి : టిడిపి ఉండి కార్యాలయం నుంచి మెయిన్ సెంటర్ వరకు ఎంఎల్‌ఎ మంతెన రామరాజు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు జనసైనికులతో కలిసి తీన్‌మార్ డప్పులతో ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం ఎంఎల్‌ఎ మంతెన రామరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

ఆకివీడు : టిడిపి మండలాధ్యక్షుడు మోటిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆకివీడులో సంబరాలు చేశారు. పార్టీ మండల కార్యాలయం వద్ద బాణసంచాలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నవకోట్ల రామారావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బొల్లం వెంకటరావు, గంధం ఉమా సత్యనారాయణ, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గొంట్ల గణపతి, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి అజ్మల్, జిల్లా యువజన కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

మొగల్తూరు : మండలంలోని ముత్యాలపల్లిలో టిడిపి నాయకులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. చంద్రబాబు నాయుడుకు కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో నాగిడి రాంబాబు, బంధన నరసింహస్వామి, కొల్లాటి బాలకృష్ణ, దొంగ శ్రీను పాల్గొన్నారు.

నరసాపురం టౌన్ : చంద్రబాబుకు బెయిల్ రావడంపై మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు హర్షం వ్యక్తం చేశారు. నరసాపురం పురవీధుల్లో భారీ మోటార్ సైకిల్ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక రుస్తుంబాదలోని ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సుబ్బారాయుడు మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు దొండపాటి స్వాములు, వన్నెంరెడ్డి శ్రీనివాస్, గుగ్గిలపు మురళి, మల్లిపూడి చిన్నా, యాధంరెడ్డి శేషగిరిరావు, గన్నాబత్తుల బాబ్జి, రేఖపల్లి సురేష్, సురవరం సురేష్, సొంటేనీ రాంబాబు, ఇబ్బా మోహన్ ఉన్నారు.

ఆచంట :కక్షపూరితమైన కులతత్వ అరాచక రాజకీయాలు చేస్తున్న సిఎం జగన్‌కు ప్రజలంతా బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. చంద్రబాబుకు హైకోర్టులో మధ్యంతర బెయిల్ రావడంతో టిడిపి నాయకులు బాణసంచా కాలుస్తూ స్వీట్లు పంచి పెడుతూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. అనంతరం కచేరి సెంటర్ నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 49 రోజుల పాటు ఆచంటలో కొనసాగిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం సాయంత్రంతో ముగిసినట్లు పితాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, నేతలు పితాని వెంకట్, కేతా మీరయ్య, నెక్కంటి ప్రభాకరరావు, బలుసు శ్రీరామ్మూర్తి, కేతా మురళి, ఆకుమర్తి మోహన్, బోడపాటి దుర్గాప్రసాద్, గొడవర్తి శ్రీరాములు, సీతారాం పాల్గొన్నారు.

కాళ్ల : చంద్రబాబుకు బెయిల్ రావడంతో కాళ్ల మండలంలో పలు గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. కాళ్ల, జువ్వలపాలెం, పెదఅమిరం, సీసలి గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు బాణసంచా కాలుస్తూ హర్షం వ్యక్తం చేశారు.

మొగల్తూరు :చంద్రబాబు బెయిల్ రావడంపై మొగల్తూరులో టిడిపి నేతలు సంబరాలు చేశారు. గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, కత్తిమండ ముత్యాలరావు, కలిదిండి కుమార్ బాబు, బల్ల శ్రీను, పాల రాంబాబు, బస్వాని ఏడుకొండలు, పంపన భగవాన్, గుబ్బల చిన్న నాగరాజు, వెలిది ముక్తేశ్వరరావు, పుల్లారావు, పితాని రాజు, శేఖర్, గుబ్బల కృష్ణ ఉన్నారు.

తణుకు : స్థానిక నరేంద్ర సెంటర్‌లో మాజీ ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు బెయిల్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

పాలకొల్లు : చంద్రబాబుకు బెయిల్ వచ్చిన సందర్భంగా పాలకొల్లులో టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ సారథ్యంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద చంద్రబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పెచ్చెట్టి బాబు, జివి, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పెన్మెత్స రామభద్రరాజు, మామిడి శెట్టి పెద్దిరాజు పాల్గొన్నారు.

NOTICE
In The Court Of The Vth Addl. Junior Civil Judge :: Kakinada
O.S.No. 589/2023

Between:
Pachipala Rajesh ...*Plaintiff*
AND
Rangisetti BandiMutyalu ...*Defendant*

To: The Defendant:
Rangisetti Bandimutyalu, S/o. Srinu, D.No. 4-45, Yalla Vari Meraka, Kummarapurugu Palem, Mogalaturu, W.G.Dist-534280.

Whereas the above named plaintiff filed the above numbered case against the defendant for recovery of the pronote suit amount. Therefore you are hereby summoned too appear before the **Hon'ble Court on 14-11-2023 at above 10:30 A.M.** either in person or through Vakil and File your objections if any. Failing which, the matter will be decided in your absence making you Expartee.

//By Orders Of Court//
KOMMANTI DINAKAR
Advocate for Plaintiff,
Kakinada, Cell: 94418 57336

ఘనంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

ప్రజశక్తి - తాడేపల్లిగూడెం

అవినీతికి నో చెప్పండి దేశానికి కట్టుబడి ఉండండని తాడేపల్లిగూడెం పట్టణ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అక్టోబర్ 30 నుంచి నవంబర్ ఐదో తేదీ వరకు వరకు నిర్వహించనున్నట్లు ముఖ్య అతిథిగా విచ్చేసిన విజిలెన్స్ అధికారి రాంబాబు తెలిపారు. అవినీతికి నో చెప్పండి దేశానికి కట్టుబడి ఉండండి అనే నినాదంతో ఖాతాదారులకు అవగాహన కల్పించేందుకు తాడేపల్లిగూడెంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఏలూరు రీజినల్ మేనేజర్ మల్లేశ్వరరావు, తాడేపల్లిగూడెం బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

నడకతో ఆరోగ్యం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా, ఏక్తా దివస్ 3కె రన్ కార్యక్రమం సుమారు 300 విద్యార్థులతో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం పచ్చజెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడక ఆరోగ్యవంతంగా ఉండడానికి మంచి మార్గమన్నారు. ప్రతిరోజూ నడక, వ్యాయామం చేయాలని సూచించారు. విద్యార్థులకు ప్రస్తుత కాలంలో ఫిట్‌నెస్ తగ్గుతోందని, దానిని పెంచుకోవాలని చెప్పారు. ఆదిత్య జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రన్నింగ్, జాగింగ్ వాకింగ్‌తో పాటు ఆటలు మంచి ఆరోగ్యానికి తోడ్పతాయని తెలిపారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ లక్ష్మీసరోజ మాట్లాడుతూ ఫిట్‌నెస్ అనేది భౌతికంగా, మానసికంగా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, రీజనల్ మేనేజర్, ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

రన్ ఫర్ యూనిటీ

స్థానిక జెడ్‌పి హైస్కూల్ తాడేపల్లిగూడెం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌సిసి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఎంఇఒ-2 పిఎంకె జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనారాయణ మాట్లాడారు. ఎన్‌సిసి అధికారి కెవి.గణపతిరావు ఈ ఐక్యత ర్యాలీకి నాయకత్వం వహించగా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మండల విద్యాశాఖ తరపున పి.రాజు, సిఆర్‌పి నాని, వారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

పశ్చిమ గోదావరి జిల్లా, తాడపల్లిగూడెం మండలం, ఉప్పరగూడెంకి చెందిన టి.నాగమణి, భర్త: లేటు వీరరాఘవులు అను నాయొక్క డాక్యుమెంట్లు పోయినవి. ది. 16-10-2023వ తేదీన గొల్లవానితిప్పలో ఆటో ఎక్కుచుండగా నాయొక్క ఒరిజినల్ పోస్టల్ ఎఫ్.డి. బ్యాంకు ఎఫ్.డి. బ్యాంకు సేవింగ్స్ బుక్, లాకర్ కీస్, నా ఒరిజినల్ ఆధార్ కార్డు పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకి తెలియజేయగలరు.

టి.నాగమణి
భర్త: (లేటు) వీరరాఘవులు
ఉప్పరగూడెం, తాడేపల్లిగూడెం మండలం,
ప॥గో॥జిల్లా. సెల్: 93985 95489

In the Court of the Senior Civil Judge, Tanuku
E.P. No. 7/2023 in O.S. 64/2018

DHR/ Plaintiff:
Nammi Dhana Lakshmi
JDR/ Defendant:
Yavvari Sanyasi Rao

JDR: Yavvari Sanyasi Rao, S/o. Surya Rao, Residing at Tandra Savitramma, D.No. 8-62, Rangapuram Colony, Korukollu.

పై నెంబర్ గ్రంధములో DHR తనఖా బాకీ రాబట్టుకొనే నిమిత్తం E.P దాఖలు చేయగా JDR అయిన Yavvari Sanyasi Rao గారు Sale Notice తీసుకొనకుండా Evade చేయుచున్నందున **ది. 17-11-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కాని యెడల పరోక్షమందు తీర్మానించబడును.

Tanuku 27-10-2023
D.RADHA
Advocate, Tanuku

In The Court Of The Principal Junior Civil Judge Court :: Tanuku
O.S.No. 117/2020

Between:
Meka Venkateswara Rao ...*Plaintiff*
AND
Chunchula Rama Krishna ...*Defendant*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాది: చుంచుల రామకృష్ణ, తండ్రి: లేటు సత్యం, హిందువు, పురుషుడు, 58 సం॥లు, డో.నెం.4-130(2), తేతలి గ్రామం, తణుకు మండలం.

పై నెంబరు దావా గ్రంధములో మీరు ప్రతివాది అయి ఉన్నారు. మరియు ఐ.ఎ.నెం. 354/2020 నందు రెస్పాండెంటు అయి ఉన్నారు. పై నెంబరు దావా గ్రంధము మరియు ఐ.ఎ.354/2020 నందు శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఎన్నిసార్లు సమన్లు మరియు నోటీసులు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఈప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా ఈ ప్రకటన ప్రచురితమైన **తేదీ నుండి 30 రోజులలోగా** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేయవలసిందిగాను అట్లు కాని ఎడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

NEELAM HARISH NAIDU
Advocate, D.No.30-4-8,
Behind Lakshmi Theatre, Tanuku.
Cell: 92932 22187